## మాలల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

**బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు..**

**మాల సంఘాల జేఏసీ చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, చైర్మన్ ఉత్తమ్ సుమన్**



సమావేశంలో మాట్లాడుతున్న రావుల అంజయ్య

నేరేడ్‌మెట్, నవంబర్ 26: తెలంగాణ ప్రభుత్వం మాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, మాలల సంఘాల జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ ఉత్తమ్ సుమన్ అన్నారు. ఆదివారం జీకే కాలనీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తమ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకే అందిస్తున్నామని ప్రకటించారు. మెజార్టీ మాల సంఘాలు ఏకమై జేఏసీగా ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ వెంట ఉన్న ఏకైక కులం మాల కులమేనని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు అందించేందుకు మూడోసారి సీఎంగా కేసీఆర్ గెలువాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ కారుగుర్తుకే ఓటెయ్యాలంటూ మాలలను చైతన్యవంతులను చేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీతో మల్కాజిగిరి ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అంతర్జాతీయ స్థాయి లో నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. మాలల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చేందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ప్రతి పట్టణంలో మాల భవనం కోసం స్థలాలను కేటాయిస్తూ..నిధులు అందించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. సత్యనారాయణ, బి.చెన్నేశ్వర్, అచ్చుతయ్య, కేవీఎస్ రాజు, ఈ శ్రీనివాస్, ఉమాకాంత్, దాసరి విశాల్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మేడ్చల్ మండల ఇంచార్జ్ గోపాల్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి కోడలు శాలిణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్



ఎదులాబాద్‌లో మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు మూసీ శంకర్ తదితరులు



దమ్మాయిగూడలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న కౌన్సిలర్ మాదిరెడ్డి పావని నరేందర్‌రెడ్డి, నేతలు

# బీఆర్ఎస్‌తోనే ప్రజలకు సంక్షేమం..

మల్కాజిగిరి, నవంబర్ 26: బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమమని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి.. సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. మల్కాజిగిరి, అల్వాల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్‌లు సూర్యనారాయణ రెడ్డి, జీవకన్, మాజీ కౌన్సి లర్‌లు, ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు పార్టీలో చేరి గెలుపు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయ పరిణామాలతో గత కొద్ది సంవత్సరాలుగా స్తబ్దతగా ఉన్న నాయకులు బీఆర్ఎస్‌లో చేసి క్రీయాశీలకంగా పనిచే స్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు గల్లంతు కావడం తథ్యమని అన్నారు. ఎన్నికల్లో ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మురుగేశ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, మంజులగౌడ్, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జోలీ రమేశ్, జీకే హన్మంతరావు, అమీనుద్దీన్, భాగ్యనందరావు, నేమూరి శ్రీధర్‌గౌడ్, పుదారి రాజేష్‌కన్న, సయ్యద్ మోసిన్, బండ సాయిగౌడ్, జనార్దన్, నిర్మలరెడ్డి పాల్గొన్నారు.

**మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**



ఓల్డ్ అల్వాల్‌లోని బస్తీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తూ కుటుంబానికి భరోసా ఇస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ సర్కిల్‌లో ప్రచారం..



మల్కాజిగిరి డివిజన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ నాయకుడు సాయిగౌడ్‌కు గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్



వెంకటాపురం డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్



అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, వెంకటేశ్వర కాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి



అల్వాల్ డివిజన్‌లోని వెంకటరమణ కాలనీ నాయకులను కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి